క్లుప్తంగా

అక్రమ ఇసుక డంపు స్వాధీనం



మద్దూర్: మండల పరిధిలోని నందిగామ పెద్ద వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలించి నిల్వ చేసిన డంప్‌ను శుక్రవారం అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు తహసీల్దార్ అనిల్‌కుమార్, ఆర్‌ఐ డంప్ చేసిన ఇసుకను పట్టుకొని విచారణ జరిపారు. అనుమతులు లేకుండా అక్రమంగా నిల్వ ఉంచినట్లు గుర్తించి అప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న వారికి పట్టుబడిన ఇసుకను రవాణా చేయించారు. ఎవరైన అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తే కేసులు నమోదు చేస్తామని తహసీల్దార్ తెలిపారు.

తాగునీటి పైప్‌లైన్ లీకేజీ

దామరగిద్ద: మండలంలోని మద్దెల్‌బీడ్‌లో మిషన్ భగీరథ కొత్త ట్యాంకు నుంచి నీటిని సరఫరాను అందించే పైప్‌లైన్ లీకేజీ ఏర్పడింది. దీంతో ఇంటింటికి వచ్చే కొళాయి నీరు కలుషితమై రోగాలు ప్రబలే అవకాశం ఉందని స్థానికులు వాపోతున్నారు. తాగునీరు కలుషితమై ప్రజలు అనారోగ్య బారినపడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ ప్రత్యేక అధికారి, పంచాయతీ కార్యదర్శి స్పందించి వెంటనే మరమ్మతు చేయించి సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.

జీహెచ్‌ఎంకు సన్మానం



దామరగిద్ద: మండలంలోని కాన్‌కుర్తి జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఇటీవల బదిలీ పదోన్నతులో భాగంగా జీహెచ్‌ఎంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన జీహెచ్‌ఎం అన్నపూర్ణకు 2017–18 బ్యాచ్ పూర్వ విద్యార్థులు శుక్రవారం సన్మానించారు. తమ గ్రామ జెడ్పీ ఉన్నత పాఠశాలకు మొదటి మహిళ జీహెచ్‌ఎంగా చేపట్టడంపై సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విశ్వనాథ్, సునిత, శివరాజ్, సంతోష్‌కుమార్, సీఆర్‌పీ మహిపాల్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

24న ధర్నాను విజయవంతం చేయండి

నారాయణపేట: మధ్యాహ్నం భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని కోరుతూ జూన్ 24న నిర్వహించే కలెక్టరేట్ ఎదుట ధర్నా విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, జిల్లా కార్యదర్శి బాల్‌రాం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ప్రభుత్వం నెలకు రూ. 2వేలు గౌరవ వేతనం పెంచి 12నెలలు గడుస్తున్న ఒక్క రూపాయి ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ ప్రకారం మధ్యాహ్నభోజన కార్మికుడికి కనీస వేతనం రూ.10వేలు ఇవ్వాలని తదితర డిమాండ్ చేశారు. మధ్యాహ్నం భోజన కార్మికులందరూ అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

ఆలయ పునఃనిర్మాణ పనులు ప్రారంభం



మక్తల్: పట్టణంలో శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ పునఃనిర్మాణ పనులను ఆలయ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ శ్రీరాం, డీఎంహెచ్‌ఎం డాక్టర్ సౌభాగ్యలక్ష్మి ప్రారంభించారు. అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజలుచేసి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో సభ్యులు కావలి శ్రీహరి, ఆంజనేయులు, కట్ట సురేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పాఠశాలకు ఎంపిక

మక్తల్: క్రీడా పాఠశాలలకు నియోజకవర్గంలోని వివిధ స్కూళ్లకు చెందిన 50 మంది బాల, బాలికలు ఎంపికయ్యారని ఎంఈఓ వెంకటయ్య, విశ్రాంతి పీఈటీ గోపాలం శుక్రవారం తెలిపారు. జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆదేశాల మేరకు నాలుగో తరగతిలో ప్రవేశాల కోసం ఎంపిక విధానాన్ని డీవైఎస్‌ఓ వెంకటేష్ ప్రారంభించారు. మక్తల్‌లో క్రీడా పాఠశాల కోసం కోచింగ్ క్యాంప్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికారి వెంకటేష్, పీఈటీలు గోపాలం, రమేష్, అంబ్రేష్, సాయినాథ్, నరేందర్, రాజన్న, ఆంజనేయులు, దీప తదితరులు పాల్గొన్నారు.

హిందుపూర్ పాఠశాలలో చోరీ

కృష్ణా: మండలంలోని హిందుపూర్‌లో ఉర్దూ మీడియం పాఠశాలలో గురువారం రాత్రి గుర్తు తెలియని దుండగులు పాఠశాల తాళాలు పగలకొట్టి అందులోని బియ్యాన్ని అపహరించారని పాఠశాల హెచ్‌ఎం అమీర్ తెలిపారు. శుక్రవారం ఆయన ఈ విషయంపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని, మరోమారు ఇలాంటి ఘటన పునరావృతం కాకుండగా పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.



మరికల్‌లో పాఠశాలలో ఆసనాలు వేస్తున్న విద్యార్థులు



ధన్వాడలో..



దామరగిద్దలో..



మాగనూర్‌లో..

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

నారాయణపేట రూరల్: పట్టణంలోని వివిధ విద్యా సంస్థల్లో ప్రపంచ యోగా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సీఎస్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలతోపాటు శ్రీసరస్వతి శిశుమందిర్, శ్రీహంసవాహిని హైస్కూల్‌లలో ప్రత్యేక నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులతో యోగా సనాలు వేయించి యోగా దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మక్తల్: అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని లింగంపల్లి, మాద్వార్ తదితర పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు.. పలువురు వక్తలు యోగా చేయడంతో కలిగే ఉపయోగాలను విద్యార్థులకు, గ్రామస్తులకు సూచించారు. అనంతరం ఆయా పలు పాఠశాలలో విద్యార్థులకు యోగా విన్యాసాలను చేయించి చూపించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎం అనిల్‌గౌడ్, హెచ్‌ఎం నర్సిరెడ్డి, ఉపాధ్యాయులు ఆంజనేయలు, బాబు పాల్గొన్నారు.

నర్వ: యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యంతోపాటు విద్యార్థులకు ఆత్మస్థైర్యం పెరుగుతుందని యోగ థెరపిస్ట్ రామంజనేయులు అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మండలంలోని పెద్దకడ్మూర్, నర్వ ఉన్నత పాఠశాలలో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని విద్యార్థులకు యోగా విన్యాసాలను చేయించి చూపించారు. అనంతరం మాట్లాడుతూ.. యోగా సాధనను నిరంతరం విద్యార్థులు చేస్తే విజ్ఞానం పెరిగి, ఆత్మస్థైర్యంతో ముందడుగు వేస్తారన్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల జీహెచ్‌ఎంలు భాగ్యలక్ష్మీ, ఉపాధ్యాయులు రాజేష్, లక్ష్మీకాంత్, సీఆర్పీ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

కోస్గి: అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం పలు పాఠశాలలో నిర్వహించిన యోగా విన్యాసాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. మండల పరిధిలోని పలు పాఠశాలలో యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

మద్దూరు: మండలంలోని బాలుర హాస్టల్ ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాలలో, పెదిరిపాడ్ కేజీబీవీ, పల్లెర్ల తదితర ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు యోగా అసనాలు వేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కృష్ణా: అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలో బీజేపీ నాయకులు యోగా విన్యాసాలు వేశారు. అదేవిధంగా ఖాన్‌దొడ్డి ప్రాథమిక పాఠశాలలోని ఉపాధ్యాయులు, విద్యార్థులు యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆ పాఠశాల హెచ్‌ఎం శేఖర్ మాట్లాడుతూ.. యోగా ద్వారా మనిషికి సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, ప్రతి ఒక్కరూ తమ తమ ఇళ్లలో యోగాను కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాఘవేంద్ర, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూరు: అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండలంలోని పలు పాఠశాలలో యోగాపై అవగాహన నిర్వహించారు. మండలంలోని నెహ్రూ యవత కేంద్రం సరస్వతీ శిశుమందిర్, చిన్నపొర్ల, పులిమామిడి, బిజ్వార్ తదితర పాఠశాలలో యోగా కార్యక్రమాలు నిర్వహించారు. పలువురు విద్యార్థులు ఆసనాలు ఈ సందర్భంగా యోగా యొక్క విశిష్టతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ముగ్దం జయప్రకాష్, పీఈటీ నరేష్ గౌడ్, నర్సింహ, మంజుల పాల్గొన్నారు.

మాగనూర్: యోగా శారీరక, మానసిక, ఆధ్యాత్మిక వికాసానికి తోడ్పడుతుందని యోగా గురువులు, ప్రజా ప్రతినిధులు నాయకులు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శుక్రవారం మండలంలోని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక లక్ష్మినర్సింహాస్వామి ఆలయ ఆవరణలో యోగా నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షుడు నారాయణ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ యోగా చేయాలని అన్నారు.

ధన్వాడ: అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు యోగా ఆసనాలు చేశారు. అనంతరం వాటి ప్రాముఖ్యతను తెలియజేశారు. అలాగే కస్తుర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థులు యోగాను ఘనంగా నిర్వహించారు. జయప్రకాష్, లోకేష్, రాంచంద్రయ్య, ఉదయభాను, బాలయ్య, వెంకట్రాములు, నరేందర్ పాల్గొన్నారు.

మరికల్: అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శుక్రవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. మాధవరం, మరికల్, కన్మనూర్, పెద్దచింతకుంట, ఎల్లిగండ్ల, పస్పుల, తీలేర్ తదితర గ్రామాల్లో విద్యార్థులచే యోగా ఆసనాలను వేయించారు. అనంతరం యోగా చేయడంతో కలిగే ఉపయోగాలను విద్యార్థులకు, గ్రామస్తులకు సూచించారు.

దామరగిద్ద: యోగా చేయడంతో రోగాలకు దూరంగా ఉండొచ్చని జీహెచ్‌ఎం అన్నపూర్ణ, పీఈటీ వెంకటప్ప అన్నారు. శుక్రవారం మండలంలోని కాన్‌కుర్తి జెడ్పీ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులచే యోగా ఆసనాలు చేయించి యోగా ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విశ్వనాథ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



జాజాపూర్ జెడ్పీ స్కూల్‌లో



మక్తల్‌లో యోగా కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు



మద్దూరులో..



ముశ్రీఫా పాఠశాలలో యోగాలో పాల్గొన్న విద్యార్థులు



నర్వలో..



కృష్ణాలో..

ప్రొ. జయ శంకర్ సేవలు మరువలేనివి

మక్తల్: ప్రొఫెసర్ జయశంకర్ ప్రత్యేక తెలంగాణ కోసం చేసిన పోరాటాలు తెలంగాణ ప్రజలు ఎన్నటికీ మరువలేరని బీఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జయ శంకర్ తెలంగాణ కోసం చేసిన పోరాటాలను వివరించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ నర్సింహాగౌడ్, మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు చిన్న హన్మంతు, కౌన్సిలర్ మొగులప్ప, జుట్ల శంకర్, నర్సింహులు, సాగర్ తదితరులు పాల్గొన్నారు.



చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

బ్యాంక్ మేనేజర్‌కు ఘన సన్మానం



కోస్గిలో బ్యాంక్ మేనేజర్‌ను సన్మానిస్తున్న సిబ్బంది

కోస్గి: స్థానిక గ్రామీణ వికాస్ బ్యాంకులో మేనేజర్‌గా విధులు నిర్వహిస్తూ చీఫ్ మేనేజర్‌గా పదోన్నతి పొంది బదిలీపై వెళ్తున్న కరుణాకర్ రెడ్డిని శుక్రవారం బ్యాంక్ అధికారులు, సిబ్బంది సన్మానించారు. ఈ మేరకు బ్యాంకులో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయనను సన్మానించి ఆయన చేసిన సేవలను కొనియాడారు. బ్యాంక్ అధికారులు, సిబ్బంది ప్రభాకర్‌రెడ్డి, రమేష్, బెనజీర్, అనిత, నిఖిత, సరిత, నరేంద్ర, వెంకటయ్య పాల్గొన్నారు.

నర్వ: మండల ఏపీజీవీబీ మేనేజర్ ఆంజనేయులు సేవలు మరువలేనివని కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్‌గౌడ్ అన్నారు. శుక్రవారం బదిలీపై వెళ్తున్న మేనేజర్ వీడ్కోలు సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను నాయకులు, రైతులు శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ.. మండలంలోని అన్నిగ్రామాల రైతులకు సకాలంలో రుణాలు అందించి, ఉత్తమ సేవలందించిన మేనేజర్ సేవలు మరువలేనివన్నారు. లక్ష్మణ్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, హన్మంత్‌రెడ్డి పాల్గొన్నారు.

టీటీడీ ఆధ్వర్యంలో కుంకుమార్చన కార్యక్రమం



మక్తల్: మండలంలోని గుడిగండ్లలో టీటీడీ, హిందూ ధర్మప్రచార పరిషత్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఆధ్వర్యంలో శ్రీబీరప్పస్వామి ఆలయం వద్ద మహిళ కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. టీటీడీ ఉమ్మడి జిల్లా కార్య నిర్వహణ కార్యదర్శి డాక్టర్ ఉత్తరపల్లి రామాచారి నేతృత్వంలో గోపూజ, కుంకుమార్చన నిర్వహించారు. కృష్ణయ్య, నర్సింహాచారి, కుర్మయ్య, పాల్గొన్నారు.

29న మండల సర్వసభ్య సమావేశం

నారాయణపేట రూరల్: మండల సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 29న నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ అమ్మకోళ్ల శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన జరిగే సమావేశానికి ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు చెప్పారు. మండలంలోని ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు, మండలస్థాయి అన్నిశాఖల అధికారులు విధిగా హాజరు కావాలన్నారు.

విద్య అవసరాలకు తగ్గట్టుగా బోధన ఉండాలి



మరికల్: అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలకు విద్య అవసరాలకు తగ్గటుగా బోధన ఉండాలని ప్రాజెక్టు అధికారిణి సరోజిని అన్నారు. యువక మండలి భవనంలో మూడు రోజులపాటు నిర్వహించిన ప్రియదర్శిని పూర్వ ప్రాథమిక విద్య పాఠ్యప్రణాళిక అంశాలపై శిక్షణ ఇచ్చారు. శుక్రవారం నాటితో ముగియడంతో ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ఆట, పాటలతో పాటు ప్రత్యక్ష అనుభవాల ద్వారా పిల్లలకు అభివృద్ధి అవకాశాలను అందించడానికి ఇది సహాయకారిగా ఉంటుందన్నారు. 3 నుంచి 6సంవత్సరాల పిల్లలకు అందించే విద్యపై అంగన్‌వాడీ టీచర్లకు సలహాలు, సూచనలు అందించారు. కార్యక్రమంలో అరుణ, చంద్రకళ, రాజేశ్వరీ, స్వర్ణ, మహేశ్వరి, రాజేష్‌కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

రైతు చట్టాలపై అవగాహన

ఊట్కూరు: రైతు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని అడ్వకేట్ దత్తాత్రేయ అన్నారు. శుక్రవారం మండలంలోని అమీన్‌పూర్‌లో న్యాయసేవా సంస్థ, వ్యవసాయ అధికారులు కలిసి రైతు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ మేరకు.. ఆయన మాట్లాడుతూ.. రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసేటప్పుడు విధిగా రసీదు పొందాలన్నారు. నకిలీ విత్తనాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని ఆయన సూచించారు. రైతులు ధాన్యాన్ని అమ్మేటప్పుడు తూకాలలో మోసాలు జరిగితే ఉన్నతాధికారులను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి గణేష్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ సుధాకర్‌రెడ్డి, రైతులు వెంకటప్ప, అంజప్ప, రాజు తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న దత్తాత్రేయ

నేడు డీఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా

నారాయణపేట: ఉపాధిహామీ కూలీలకు ఎనిమిది వారాలుగా పెండింగ్‌లో ఉన్న డబ్బులు వెంటనే చెల్లించాలని శనివారం డీఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని ఆయా గ్రామాల ఉపాధి కూలీలకు సకాలంలో డబ్బులు రాక ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ఉపాధి కూలీల కొలతలకు సంబంధం లేకుండా రూ.600 ఇచ్చి, సంవత్సరంలో కుటుంబానికి 200రోజులు పనులు కల్పించాలని, వివిధ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆయనతో పాటు సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రాం, కూలీలు కాశప్ప, దామోదర్, రాములు, మల్లేష్ ఉన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి గోపాల్

షీటీమ్స్, సైబర్ నేరాలపై అవగాహన

మరికల్: మండల కేంద్రంలోని బాలికల ఉన్నతపాఠశాల విద్యార్థినులకు శుక్రవారం మహిళ చట్టాలపై షీటీం పోలీసులు అవగాహన కల్పించారు. షీటీం పోలీస్ అధికారి బాల్‌రాజ్ మాట్లాడుతూ.. తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలపై తరచుగా గమనిస్తు ఉండాలని సూచించారు. అలాగే మహిళలపై సమా జంలో జరుగుతున్న అఘాయిత్యాలను ఎలా ఎదుర్కోవాలనే అంశాలను వివరించారు. దీంతోపాటు బాల్య వివాహాలను చేయడం చట్టరీత్య నేరమన్నారు. ఎక్కడైన విద్యార్థినులు, మహిళలకు ఆపద వస్తే వెంటనే 1930కి సమాచారం ఇవ్వాలని తెలిపారు.



చట్టాలపై అవగాహన కల్పిస్తున్న షీటీం పోలీసులు

ఘనంగా ఏరువాక వేడుకలు



ఊట్కూరులో ఎద్దులను ఊరేగిస్తున్న రైతులు

కోస్గి: ఏరువాక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఎడ్లను ప్రత్యేకంగా అలంకరించి గ్రామ వీధుల్లో ర్యాలీలు నిర్వహించారు.

దామరగిద్ద: ఏరువాక పౌర్ణమి సందర్భంగా మండలంలోని దామరగిద్ద, కాన్‌కుర్తి, మొగుల్‌మడ్క, క్యాతన్‌పల్లి తదితర గ్రామాల్లో ఏరువాక సందర్భంగా కాడెద్దులను అలంకరించి ఊరేగించారు. ప్రత్యేక పూజలు చేశారు. ఏరువాక తాడును తెంచి ఉత్సవాలు నిర్వహించారు.

ఊట్కూరు: మండలంలోని ఊట్కూరు, బిజ్వార్, మల్లెపల్లి, పగిడిమారి తదితర గ్రామాల్లో శుక్రవారం ఏరువాక ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయా గ్రామాల్లో కాడెద్దులను అలంకరించి గ్రామ పురవీధులలో శోభయాత్రలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.



కాన్‌కుర్తిలో ఎద్దులకు అలంకరించి ఊరేగిస్తున్న రైతులు

మరికల్: మండలంలో భక్తిశ్రద్ధలతో శుక్రవారం ఘనంగా ఏరువాక పౌర్ణమి వేడుకలను నిర్వహించారు. ఎద్దులకు స్నానాలు చేయించి వాటికి తిపి వంటకాలను పెట్టారు. అనంతరం ఏరువాక తాడు కింద రైతులు ఎద్దులను పరుగెత్తించి ఏరువాక తాడును లేచారు. మండలంలో అన్ని గ్రామాల్లో ఏరువాక ఉత్సవాలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు.

గుట్కా పాకెట్ల పట్టివేత

మరికల్: మండలంలోని బాలాజీ కిరాణం దుకాణంపై శుక్రవారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు చేసి నిషేధిత గుట్కాలను పట్టుకున్నారు. రూ. 13,650 విలువ గల గుట్కా ప్యాకెట్లు పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కిరాణ షాపు యాజమాని రాఘవేందర్‌శెట్టిపై కేసునమోదు చేసినట్లు ఎస్‌ఐ ము రళి తెలిపారు. నిషేధిత గుట్కాలను అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.